TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 132 | ఎడిటర్ : ఎం. రమేష్ | శుక్రవారం, ఏప్రిల్ 12, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## మద్దతు ధరలు..ఉద్యోగాల కల్పన ఏమయ్యింది

- రైతులు, నిరుద్యోగులకు ఏం సమాధానం చెబుతారు
- రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మోడీకి రాహుల్ ప్రశ్నలు



**జైపూర్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

రైతులు తాము పండించిన పంటకు కనీస మద్దతు ధర అడుగుతుండగా.. యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారని.. వారి ఆకాంక్షలు ఎప్పుడు నెరవేరుస్తారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీని ప్రశ్నించారు. రాజస్థాన్ రాష్ట్రం బికనీర్‌లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్.. మోదీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ధరల పెరుగుదలతో సామాన్యులు అరిగోసలు పడుతున్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసి ధరలు అదుపులోకి తేవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నా కేంద్రంలోని బీజేపీ పెద్దలు పట్టించుకోవట్లేదు. మరోవైపు రైతులు ఎంఎస్పీ కోసం డిమాండ్ చేస్తుండగా.. మరోవైపు యువత ఉద్యోగాలు ఇవ్వండి అని కోరుతున్నారు. వారి ఆకాంక్షలను కేంద్రం పట్టించుకోవట్లేదు. దేశంలో ప్రధానంగా ఉన్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను మీడియా చూపించదు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. ప్రజాసంక్షేమాన్ని మరిచిని బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి. ఇది వెనుకబడిన, దళితులు, గిరిజనులు, సాధారణ వర్గాల ప్రజల ఎన్నిక. దేశంలోని అతిపెద్ద మీడియా సంస్థల యజమానుల జాబితాలో వెనుకబడిన, గిరిజన, దళిత, మైనారిటీ వర్గాలకు చెందిన వ్యక్తులు కనిపించరు. మీడియాను కేవలం 15-20 మంది మాత్రమే నియంత్రిస్తున్నారు. వారు ప్రధాని మోదీనే పగలు, రాత్రి చూపిస్తున్నారు. వారికి ప్రజా సమస్యలు పట్టవు. అందుకే సమస్యలను చూపించరు' అని రాహుల్ విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బడా పారిశ్రామికవేత్తల నుంచి బీజేపీ డబ్బులు తీసుకుంటోందని రాహుల్ ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారని అన్నారు. రానున్న ఎన్నికలు దేశంలోని పేద ప్రజలకు, 22-25 మంది బిలియనీర్లకు మధ్య జరిగే పోరు అని ఆయన అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీని 15-20 మంది పారిశ్రామికవేత్తల లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. మాఫీ చేసిన సొమ్ముతో 24 సంవత్సరాల పాటు దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించవచ్చని రాహుల్ అన్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా రైతులు పన్నులు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లో ప్రచారం సందర్భంగా రాహుల్ కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టోని గుర్తుచేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

## దేశవ్యాప్తంగా.. రంజాన్ వేడుకలు

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు
- హైదరాబాద్ మీరాలం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

**హైదరాబాద్,ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్):**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఢిల్లీ, హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో ఉదయం నుంచే రంజాన్ సందడి కనిపించింది. ముస్లిం సోదరులు ఉదయం నుంచి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింల ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా స్థానిక పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా నిర్వహించు కున్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని చార్మినార్ మక్కా మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు.

2



## ఎమ్మెల్సీ కవితకు మరో షాక్

- జైలులోనరే అరెస్ట్ చేసిన సిబిఐ



**న్యూఢిల్లీ,ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐఅరెస్ట్ చేసింది. లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 6న కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ తో కలిసి ఆమె కుట్రలు పన్నారని సీబీఐ ఆరోపించింది.

6

## తెలంగాణలో కొన్నిచోట్ల ఈదురుగాలతో వర్షం

- హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

5

## ఫూలేకు చంద్రబాబు నివాళి

- బిసిలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తాం

**అమరావతి, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**



ఆధునిక సమాజం లో 'కుల నిర్మూలన' ఉద్యమాలకు బీజం నాటిన తొలితరం సామాజిక సంస్కర్త జ్యోతిబా ఫులే అని తెదేపా అధినేత చంద్ర బాబు అన్నారు. ఫులే జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్) వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఆ మహాశయుడి ఆశయాల్లో భాగంగానే తెదేపా బడుగు, బలహీన వర్గాలకు రాజకీయాల్లో ప్రాధాన్యం కల్పించిందని చెప్పారు. ఫులే స్ఫూర్తితోనే బీసీలకు మరిన్ని హామీలు ఇచ్చినట్లు చెప్పారు. మేం అధికారంలోకి వచ్చాక బీసీలకు 50 ఏళ్లకే నెలకు రూ.4 వేల పింఛన్ ఇస్తాం. రూ.1.50 లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తాం. స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తాం. వృత్తిదారులకు ఆదరణ పథకం ద్వారా రూ.5 వేల కోట్ల విలువ చేసే పరికరాలను అందిస్తాం. చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరించి, పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచుతాం. పెళ్లి కానుక రూ.లక్షకు పెంచి ఇస్తాం. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం. బీసీలకు శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తాం అని చంద్రబాబు పేర్కొన్నారు.

## నేడు ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

**విజయవాడ, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల కానున్నాయి. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఫస్టియర్, సెకండియర్ రిజల్ట్స్ ఇంటర్ బోర్డు ప్రకటించనుంది. రికార్డుస్థాయిలో 22 రోజులలోనే ఇంటర్ బోర్డు ఫలితాలు ప్రకటించనుంది. మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా, పరీక్షలకు 10,53,435 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఫస్టియర్‌కి 5,17,570 మంది విద్యార్థులు, ఇంటర్ సెకండియర్ 5,35,865 మంది విద్యార్థులు హాజరయ్యారు. సరికొత్త టెక్నాలజీతో లీకేజ్‌కి ఇంటర్ బోర్డు అడ్డుకట్ట వేసింది. ప్రత్యేక బార్ కోడ్‌తో పాటు ప్రశ్నాపత్రంలోని ప్రతీ పేజీపై సీరియల్ నంబర్లతో లీకేజ్ జరగకుండా పకడ్బందీగా పరీక్షలను నిర్వహించింది.

## హర్యానాలో ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా

- ఆరుగురు విద్యార్థుల దుర్మరణం

**చండీగఢ్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

హర్యానాలో ఘోర ప్రమాదం జరిగింది. గురువారం ఉదయం ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆరుగురు విద్యార్థులు మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. జివిల్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన బస్సు కనీనాలోని ఉన్హాని గ్రామ సమీపంలో బోల్తాపడింది. ఈ ఘటనలో గాయపడిన 12 మంది విద్యార్థులను స్థానిక ఆస్పత్రికి తరలించామని, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. రంజాన్ సెలవు ప్రకటించినప్పటికీ స్కూల్ పనిచేస్తున్నట్లు వెల్లడించింది. బస్సు అదుపు తప్పి చెట్టును ఢ కొట్టిందని, డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు అనుమానిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఆరేళ్ల క్రితం 2018 తర్వాత బస్సు ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను పునరుద్ధరించలేదని అన్నారు. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆదేశించామని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ

10th/ INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# పార్లమెంట్ కోసం వ్యూహాత్మక అడుగులు

- ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో విధంగా ఎత్తుగడ
- రాజగోపాల్ నివాసంలో భువనగిరి సమీక్షతో తెర

**హైదరాబాద్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ వెన్నంటి వున్న నేతలకు భరోసా ఇస్తూనే కిందిస్థాయిలో కార్యకర్తలకు కూడా భరోసా ఇస్తున్నారు. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ సమీక్షను కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో నిర్వహించడం ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. నియోజకవర్గంలోని పార్టీ నేతలంతా ఒక్క తాటిపై ఉన్నారని, పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి సమిష్టిగా కృషి చేస్తున్నారనే సంకేతాన్ని ప్రజల్లోకి పంపారు. ఈ నియోజకవర్గం నుంచి సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే రాజగోపాల్‌రెడ్డి భార్య లక్ష్మి కూడా భువనగిరి టికెట్ కోసం చివరి వరకూ పోటీ పడ్డారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని నేతల మధ్య విభేదాల్లేవని చెప్పేందుకు.. సీఎం రేవంత్‌రెడ్డి ముందుగా వారి ఐక్యతపై దృష్టి సారించారు. ఇప్పటివరకు జరిగిన నిజామాబాద్, సికింద్రాబాద్, వరంగల్ నియోజకవర్గాల సమీక్షలను తన నివాసంలోనే నిర్వహించిన సీఎం.. భువనగిరి సమీక్షను మాత్రం రాజగోపాల్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేశారు. తన నివాసానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని.. రాజగోపాల్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామేలు, వేముల వీరేశం, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్య, నియోజకవర్గ ముఖ్యనాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, బాలలక్ష్మి, చనగాని దయాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులంతా సమిష్టిగా పనిచేసి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భువనగిరి ఎంపీగా గెలిపించాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి వరకు మూడంచెల సమన్వయ కమిటీల వ్యవస్థను త్వరితగతిన ఏర్పాటు చేసుకుని సమిష్టిగా పని చేయాలన్నారు. ఇటు డీసీసీ అధ్యక్షులు, అటు మండల, బూత్ స్థాయి కమిటీనూ సమన్వయం చేసుకుని పోల్ మేనేజ్‌మెంట్ పకడ్బందీగా నిర్వహించాలంటూ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమన్వయకర్తలకు సూచించారు. ప్రతి పది బూత్‌లను కలిసి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేయాలని, వంద రోజుల్లో ప్రభుత్వ పనితీరును, రాహుల్‌గాంధీ ప్రకటించిన పాంచ్‌న్యాయ్ గ్యారెంటీలను, పార్టీ మేనిఫెస్టోను ప్రతి ఓటరు వద్దకూ వెళ్లి వివరించాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బూత్ కమిటీల్లో చురుకుగా పనిచేసిన వారికి గ్రామ వలంటీర్ల నియామకంలో ప్రాధాన్యం ఇస్తామని సీఎం చెప్పినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మందికి పైగా వలంటీర్లతో వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, ఇందులో మహిళలకు ఎక్కువగా అవకాశం కల్పిస్తామని, రూ.6 వేల గౌరవ వేతనం ఇస్తామని చెప్పినట్లు సమాచారం. ఇక ఈ నెల 21న భువగిరిలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమం పెట్టుకుందామని, అక్కడే సభనూ నిర్వహిద్దామని సీఎం రేవంత్ చెప్పారు. ఈ కార్యక్రమాల్లో తాను కూడా పాల్గొంటానన్నారు. కాగా, మే నెల మొదటి వారంలో నల్లగొండ, చౌటుప్పల్ లో ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకగాంధీ రోడ్‌షోలు ఉంటాయని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిబా పూలే పేరు పెట్టి ప్రజాభవన్‌గా మార్చిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామపంచాయతీలకు జూన్ నెలలో ఎన్నికలు నిర్వహించ నున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఎన్నికల్లో గట్టిగా పనిచేసిన వారికే ఇందులో ప్రధాన్యం కల్పిస్తామని ఆశల పెట్టారు. . లోక్‌సభ ఎన్నికల్లో క్షేత్రస్థాయి నేతల పనితీరును బట్టి ఆ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఇది బాగా పనిచేస్తుందని నమ్ముతున్నారు.

# ఉత్సాహంగా రంజాన్ పండగ

- నెలరోజుల ఉపవాస దీక్షలకు సెలవు

**హైదరాబాద్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**


పవిత్రమైన రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ఈదుల్ ఫితర్ జరుపుకోవడం ద్వారా పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించిన సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. ఆ మేరకు అతి పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్ధతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లింల ఉపావాసలు సాగించే రంజాన్ ప్రత్యక్ష ఉదాహరణ. ఓ నియమబద్ధమైన జీవితానికి ఇది తార్కారణంగా నిలుస్తుంది. ఇంతటి అల్లాహ్‌తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది. అల్లాహ్‌ను మన్నింపు కోరుకోవడానికీ, మనం ఎలాంటి స్థితిలో ఉన్నామో విశ్లేషించుకోవడానికీ, మన జీవిత లక్ష్యం, మన జీవిత గమ్యం గురించి ఆలోచించడానికీ, దైవాదేశాల ప్రకారం మన జీవితాల్ని చక్కదిద్దుకోవడానికీ అవసరమైన అవకాశాన్ని రంజాన్ మాసం కల్పించింది. ఆ అవకాశాన్ని మనం ఎంతవరకూ ఉపయోగించుకున్నామన్నది ఆలోచించుకోవడానికి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భగవంతుడి ఆదేశాలను పాటిస్తారు. పవిత్ర రంజాన్ సందర్భంగా నెలరోజులపాటు కఠిన ఉపవాసదీక్ష చేసి ముగించడం ఓ అరుదైన పవిత్ర కార్యక్రమం. ఇది కేవలం ముస్లిం మతంలోనే ఉంది. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజులు ప్రతి ఒక్కరూ దీనిని పవిత్ర కార్యంగా అల్లాహ్ కోసం నియమ నిబంధనలతో పాటించడం బహుశా అరుదైన విశేషమైన ప్రక్రియగా చూడాలి. ఇందులో ఆరోగ్య సూత్రాలూ ఇమిడి ఉన్నాయి. భగవంతుడిపై ప్రేమా ఉంది. కఠిన ఆచారమూ ఉంది. చెడుకు దూరం చేసి.. సత్ప్రవర్తనవైపు నడిపిస్తుంది. ఖురాన్‌లో రోజా అంటే ఉపవాసం ప్రాధాన్యాన్ని అల్లాహ్ వెల్లడించారు. ఇకపోతే ఖురాన్ ఘనమైన రాత్రిలో అవతరింపజేశారు. ఆ రాత్రి ఆత్మ, దైవదూతలు తమ ప్రభువు అనుమతితో ప్రతిఆజ్ఞను తీసుకొని అవతరిస్తారు. ఆ రాత్రి తెల్లవార్లూ పూర్తిగా శాంతి, శ్రేయాలే అవతరిస్తుంటాయి. ప్రవక్త ముహమ్మద్‌కు వినిపించిన దైవవాణి ఇది. మొత్తంగా ఈ నెలరోజులు రంజాన్ దీక్షలు ముగియడంతో ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు.

# ప్రజల మద్దతు కోల్పోకుండా చూసుకోవాలి !

రాజకీయ పార్టీ బలంగా ఉండాలంటే..ప్రజల్లో ఆదరణ ఉండాలి. ప్రజలకు నమ్మకం కలిగేలా పనులు చేస్తుండాలి. అలా ఉండటానికి నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలపై పోరాడాలి. అధికారంలో ఉంటే వారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం.. అధికారం కోల్పోతే నిరంతరం ప్రజల వద్ద ఉండడం అవసరం. అధికారంలో ఉన్నప్పుడు అంతా మంచే చేశామని చెప్పుకుంటే ప్రజలు నమ్మరు. అందుకు కల్లముందు పనులు కనపడాలి. మసిపూసి మారేడుకాయ చేస్తే నమ్మరని గుర్తించాలి. తెలంగాణ ఎపిల్లో బిఆర్ఎస్, వైకాపాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఈ రెండు పార్టీలు ప్రజసంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేసినా, అహంకారమనే అధికారంతో సాగడం వల్ల కెసిఆర్ దెబ్బతిన్నారు. ఇంతకాలం ప్రజలకు దూరంగా ఉన్నారు. అందుకే తెలంగాణలో సర్వం తానే అని భ్రమించి,ప్రజలను పట్టించుకోక పోవడం వల్ల కెసిఆర్ దెబ్బతిన్నారు. చింతచచ్చినా పులుపు చావదన్న రీతిలో ఇప్పుడు నానా తంటాలు పడుతున్నారు. కాంగ్రెస్‌ను తిడుతూ ప్రజల్లో మరింత పలుచన అవుతున్నారు. కరువుకు కారణం కాంగ్రెస్ అంటూ అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని కూడా గమనించడం లేదు. ఇదంతా గమనిస్తే ప్రజలు పర్మినెంట్ గా ఒక రాజకీయ పార్టీని అంటిపెట్టుకుని ఉండడం లేదు. కులం అండగా ఉందని అనుకున్నా ఉండడం లేదు. తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేరుతాయా లేదా అని చూస్తున్నారు. ఓటు బ్యాంక్ అని చెప్పు కోవవడానికి ప్రజలు ఎవరు కూడా సిద్దంగా లేరు. పార్టీకి నిజాయితీగా ఓట్లు వేసే ఓటర్లు ఎంత ఎక్కువ మంది ఉంటే.. అంతగా పార్టీ బలంగా ఉంటుంది. ఈ విషయంలో కొన్ని పార్టీలు అలా బలంగా ఉన్నాయి. ఓటు బ్యాంక్ బలంగా ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కడతారు. వారు ప్రభావితం చేయగలుగుతారు. ఈ ఓటు బ్యాంక్‌ను రాజకీయ పార్టీలు వివిధ పద్దతుల్లో అభివృద్ధి చేసుకుంటూ ఉంటాయి. ప్రధానంగా కులం, మతం, ప్రాంతం , భావోద్వేగ అంశాల ఆధారంగా సృష్టించుకుంటాయి. ప్రస్తుతం అత్యధిక పార్టీల ఓటు బ్యాంక్ కులమే కావడం గమనించవచ్చు. అలాగే ప్రతి పార్టీ మైనార్టీ ఓట్లు గంపగుత్తగా సంపాదించాలని అన్ని పార్టీలు ఆశిస్తుంటాయి. అందుకే వారి ఓట్ల కోసం నానా తంటాలు పడుతుంటారు. ప్రస్తుతం దేశంలో రాజకీయ పార్టీలు బలంగా ఉన్నాయంటే.. కులాలు, వర్గాలు, సెంటిమెంట్లతోనే అని చెప్పాలి. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీ వర్గాలు అండగా ఉంటూ వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం, దళితులు, రెడ్డి వర్గం వారు సపోర్టు చేస్తున్నారు. ఏపీలో వైసీపీకి రెడ్డి, ముస్లిం, దళిత వర్గాల మద్దతు ఉంది. ఏపీలో జనసేన పార్టీ కీలకంగా మారిందంటే దానికి కారణం కాపు వర్గం మద్దతు ఉండబట్టే. ఆరుశాతం ఓట్లు ఆ పార్టీకి ఉన్నాయి. అదే ఆ పార్టీ ఓటు బ్యాంక్. అందుకే విలువ వచ్చింది. కేసీఆర్ కు ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల సంగతి తెలియనిదేం కాదు. అందుకే ఆయన రాజకీయ పార్టీ పెట్టినప్పుడు సెంటిమెంట్‌ను బలంగా నమ్మారు. కులబలం చూసుకుంటే పరిమితంగా ఉంటామని.. తెలిసినా అధికారం దక్కగానే వారినే తన చుట్టూ చేర్చుకున్నారు. ప్రాంతీ భావనలతో పాటు సెంటిమెంట్ బలం కారణంగా ఏకపక్ష విజయాలు సాధిస్తూ వచ్చారు. ఇలా రెండుసార్లు గెలిచాక ప్రజలంతా ఓటు బ్యాంక్ అయ్యారని అనుకున్నారు. ఎన్నికల్లో ఆయన గెలిచిన ప్రతీ సారి తెలంగాణ సెంటిమెంటే పనిచేసింది. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా రాజకీయం సాగింది. అభ్యర్థి ఎవరన్నది చూసుకోలేదు.. కారు గుర్తు ఉంటే చాలు ఓటేశారు. అంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ .. తెలంగాణ సెంటిమెంట్ గుండె నిండా నింపుకున్నవారే. వారిలో సెంటిమెంట్ పెంచేందుకు కేసీఆర్ చేయగలిగినదంతా చేశారు. అయితే అదొక్కటే ఎప్పుడూ పనిచేయదని గుర్తించలేక పోయారు. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్ ఉన్న ప్రజలను ఓటు బ్యాంక్‌గా మార్చుకుని అనుకున్న విజయాలు సాధించారు. కానీ కులం, మతం లాగా.. ఈ తెలంగాణ సెంటిమెంట్ శాశ్వతం కాదు. అక్కడే కేసీఆర్ రాజకీయంగా తప్పటడుగు వేశారు. తెలంగాణ సాధనే లక్ష్యం అనుకున్న తర్వాత.. లక్ష్యం చేధించిన తర్వాత ఇక సెంటిమెంట్ ఉంటుందనుకోవడం అత్యాశే అయ్యింది. అయితే దానిని దెబ్బతీస్తూ పోవడం వల్లనే ఆయనకు ఓటమి తప్పలేదు. ప్రజల్లో ఉన్న సెంటిమెంట్‌ను గుర్తించినా, అందుకు కారణం అయిన ఉద్యమ నేతలను పక్కన పెట్టారు. వారిని అవమానించారు. ఇందుకు గద్దర్‌కు జరిగిన అవమానమే ఉదాహరణగా చెప్పుకోవాలి. అయితే కేసీఆర్ తనదైన రాజకీయంతో పదేళ్ల పాటు నెట్టుకు రాగలిగారు. ఈ పదేళ్లలో ఆయన తెలంగాణ సెంటిమెంట్ కు అతీతమైన ఓటు బ్యాంక్‌ను సృష్టించుకోవడంలో విఫలమ య్యారు. ఏ సామాజికవర్గాన్ని దగ్గర చేసుకోలేకపోయారు. కేసీఆర్ సొంత సామాజికవర్గం చాలా స్వల్పంగా ఉంటుంది. గత అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి వర్గాలు కాంగ్రెస్ వైపు నిలిచాయని అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ సెంటిమెంట్ లేకపోవడంతో బీఆర్ఎస్ ఘోర పరాజయాల్ని చవి చూసింది. సెంటిమెంట్‌తో ఆడుకుంటున్నారని ప్రజలు కూడా గమనించారు. ఆయా కులాల వారిని ఆదరించడంలో వారికి పెద్దపీట వేయడంలో విఫలం అయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ బలంగా ఉండటానికి కారణం అన్నివర్గాల మద్దతే కారణం. విప్లవాత్మక నిర్ణయాలు, బీసీ నేతలకు అవకాశాలు కల్పించడం ద్వారా ఆ పార్టీకి మద్దతుగా ఉండేలా చూసుకున్నారు. ఇప్పుడు ఆ పార్టీ ఉనికి లేకపోవడంతో బీసీ వర్గాలు ఇతర పార్టీల వైపు మళ్లాయి. వీరిని ఆకట్టుకోవడంలో కేసీఆర్ నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ అనుకూలం గా మల్చుకుంది. కేసీఆర్ మళ్లీ బీసీలను ఆకట్టుకుని బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ గా మార్చుకునేందుకు ఇప్పుడు ప్రయత్నిస్తున్నారు. అయితే దెబ్బతిన్న వర్గాలు అంతత్వరగా నమ్మి మళ్లీ కెసిఆర్ దగ్గరకు రావు. వారిలో నమ్మకం కల్పిస్తేనే ఇది సాధ్యం అవుతుంది. తమకోసం పార్టీ ఏమైనా చేస్తుందన్న భరోసా ఉంటే ప్రజలు వెన్నంటి ఉంటారు.

# దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు
- హైదరాబాద్ మీరాలం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు



**హైదరాబాద్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఢిల్లీ, హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో ఉదయం నుంచే రంజాన్ సందడి కనిపించింది. ముస్లిం సోదరులు ఉదయం నుంచి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింల ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా స్థానిక పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా నిర్వహించు కున్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని చార్మినార్ మక్కా మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రార్ధనల్లో పాల్గొన్నారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరుగకుండా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. చార్మినార్ వద్ద 200 మంది లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు భద్రతా విధుల్లో ఉన్నారు. చార్మినార్ పరిసరాలో ట్రాఫిక్ ఆంక్షలు, పలు ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. అటు మిరాలం ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మిరాలం ఈద్గా కు చేరుకుని.. అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. 10:30 గంటలకు ప్రార్థనలు ముగియనున్నాయి. బాంబ్ అండ్ డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముస్లిం సోదరుల ప్రార్థనల నేపథ్యంలో మీరాలంమండి ఈద్గా, మాసబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్ పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి 11:30 ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. పురానాపూల్, కామాటిపురా, కిషన్‌బాగ్ వైపు నుంచి ఈద్గా వైపునకు వచ్చే వాహనాలను బహదూర్‌పురా క్రాస్‌రోడ్స్ వరకే అనుమతి ఇచ్చారు. ప్రార్థనలకు వచ్చే వారి వాహనాలను జూపార్క్ ఓపెన్ ప్లేస్‌లో పార్కింగ్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. శివరాంపల్లి, దానమ్మహట్స్ వైపునకు వచ్చే వాహనాలను దానమ్మహట్స్ క్రాస్‌రోడ్స్ వైపు వరకే వాహనాలకు అనుమతి ఇచ్చారు. వీరికి మోడరన్ సా మిల్, మీరాలం ఫిల్టర్ బెడ్, సూఫీ కార్స్ వద్ద పార్కింగ్ స్థలం కేటాయించారు. కాలాపత్తర్ వైపు నుంచి వచ్చే వాహనాలను మోచీ కాలనీ, బహదూర్‌పురా, శంషీర్‌గంజ్, నవాబ్ సాహెబ్‌కుంట వైపుకు మళ్లించనున్నారు. ప్రార్థనలకు వచ్చే వారికి భయ్యా పార్కింగ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో స్థలం కేటాయించారు. పురానాపూల్ నుంచి బహదూర్‌పురా వైపునకు వెళ్లే బస్సులను జియాగూడ వైపునకు మళ్లిస్తూ పోలీసులు ఆంక్షలు విధించారు.

# కాళేశ్వరానికి తాత్కాలిక మరమ్మత్తులు

**వర్షాకాలానికి అనుగుణంగా చర్యలు**

**కరీంనగర్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడానికి వీలుగా కాళేశ్వరం బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. వచ్చే వర్షాకాలంలో ఉపయోగించుకునేందుకు వీలుగా మరమ్మత్తులు చేపడతారు. తరవాత డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా శాశ్వత మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటారు. ఈ మేరకు ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్ కాంట్రాక్ట్ సంస్థలకు సూచించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేసి.. వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడంపై ఈఎన్సీ ప్రాజెక్టుల ఇంజనీర్లతో సమీక్షించారు. ఇప్పటి వరకు జరిగిన అంశాలను పక్కనపెట్టి.. తాత్కాలిక మరమ్మతులు చేసి నీటిని నిల్వ చేయడంపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ప్రతిపాదించింది. అయితే తాత్కాలిక మరమ్మతుల్లో భాగంగా ఏయే పనులు చేపట్టాలి, ఏ పని ఎంత చేయాలి, ధరలు ఎంత, పనులకు డిజైన్లు ఎవరిస్తారని కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు ప్రశ్నించినట్లు తెలిసింది. మూడు బ్యారేజీలు, పంపుహౌస్‌లకు కలిపి సుమారు రూ.600 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్‌లో ఏమైనా సమస్య వస్తే చేయడం వేరని.. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్‌కు మూడేండ్లుగా బిల్లులు చెల్లించకపోతే ఏం చేయగలమని వారు చెప్పినట్లు తెలిసింది. దీనిపై సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. 'బ్యారేజీల పటిష్ఠానికి సంబంధించిన పరీక్షలు చేయలేదు. నీటిని పూర్తిగా తొలగించడం ఇదే మొదటిసారి. రెండు బ్యారేజీల్లో ఇసుక మేట వేసి ఉంది. బ్యారేజీలు కట్టి రిజర్వాయర్లలాగా వినియోగించడం వల్ల సమస్యలు వచ్చాయనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేసినట్టు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్‌కు షీట్ పైల్స్ వేసి గ్రౌటింగ్ చేయాలని, రాఫ్ట్ కింద గుంతలు ఏ మేరకు ఉన్నాయో నిర్ధారించుకొని చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ఇంజినీర్లు కోరినట్టు తెలిసింది. పంపుహౌస్‌లు మళ్లీ మునగకుండా ఏం చేయాలన్న దానిపైనా సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. బ్యారేజీల దిగువన నీటి వేగానికి తగ్గట్టుగా చర్యల విషయంలో డ్యాం సేఫ్టీ అథారిటీ సిఫారసుల ఆధారంగా శాస్త్రీయంగా పనులు చేపట్టాలని కొందరు సూచించినట్టు తెలిసింది. అయితే ఏయే మరమ్మతులు చేయాల్సి ఉంటుంది, ఎంత వ్యయమవుతుంది, దాన్ని ఎవరు భరించాలనేది తేలకుండా ప్రస్తుతం ముందుకెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది.

## తప్పులు చేసిన అధికారులు తప్పించుకోలేరు

**అమరావతి, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికల కోడ్ కాకుండా వైకాపా కోడ్ అమలు చేస్తే .. తప్పులు చేసిన అధికారులు మూల్యం చెల్లించుకుంటారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారులు ఎన్నికల కోడ్ అమలు చేయాలని కోరారు. ఇప్పటికే ఒక ఐజీ, ముగ్గురు కలెక్టర్లను ఎన్నికల బాధ్యతల నుంచి తొలగించారని గుర్తు చేశారు. సజ్జల భార్గవరెడ్డి నేతృత్వంలో తాడేపల్లిలో ఫేక్ ఫ్యాక్టరీ నడుస్తోందని, నెక్స్ట్ స్పేస్ భవనంలో ఫేక్ వార్తల్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. ' సిట్, సీఐడీ కార్యాలయాల్లోని హెరిటేజ్, చంద్రబాబు కేసు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు కేసు పత్రాలు తగులబెట్టించారు. పత్రాలు తగులబెట్టించిన అధికారి ఇప్పుడు అసోంకు బదిలీ అయ్యారు. వైకాపా బస్సు యాత్ర.. తుస్సు యాత్ర అయ్యింది. ఆ యాత్రకు ప్రజలెవరూ రావట్లేదు. నిన్న.. 'మేమంతా సిద్ధం' సభకు వెళ్లలేదని తండా వాసిని చితకబాదారు. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టించాలని చూస్తున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం | ఏప్రిల్ | 12 | 2024



# పాణ్యంలో ఘనంగా మహాత్మపూలే జయంతి వేడుకలు





**పాణ్యం, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

పాణ్యం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తదనంతరం ఆమె మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గౌరు చరిత మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల నిర్మూలనతో పాటు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కులను కల్పించడానికి సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి అనగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశాడని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు గౌరు వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్ల రాజశేఖర్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మపల్లె నాగిరెడ్డి, జయరామిరెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి మహెూత్సవం





- **జ్యోతిరావుపూలే ఆశయాలను సాధిద్దాం**


**నందికొట్కూరు, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. నందికొట్కూరు పట్టణం లో కేజీ రోడ్డు నందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి. సిపిఐ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు, రైతు సంఘం జిల్లా కౌన్సిల్ మెంబర్ పిక్కిలి వెంకటేశ్వర్లు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చింతకుంట కురుమూర్తి, నందికొట్కూరు నియోజకవర్గ అధ్యక్షులు నాగులుటి గోకారి, నందికొట్కూరు జాతీయ బిసి యువజన సంఘం అధ్యక్షులు శివమణి, సీనియర్ బిసి సంఘం నాయకులు పాలూరు శ్రీనివాసులు, వెంకటరాముడు, భాస్కర్, పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంఘం నాయకులు మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే దంపతులు కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించారు.. ఆధునిక విద్య ద్వారనే బానిసత్వం నుండి విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు గులాం గిరి అనే గ్రంథాన్ని రాసి బడుగు బలహీన వర్గాలకు అంకితం చేశాడు సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు ఆమె పేరు జీవితమంతా మహిళల కోసం త్యాగం చేసిన శిరోమణి. మహాత్మ జ్యోతిరావు పూలే మహెూత్సవం రోజు వారిని ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఈ.భాస్కర్ గౌడ్, వి. రామకృష్ణ, యు ఎన్ ఆర్ ప్రసాద్, పగిడ్యాల మండలం అధ్యక్షులు బలరాముడు, శ్రీనివాసులు, నారాయణ, స్వాములు, కుమార్, దినేష్, శ్రీను, చక్రధర్, శంకర్, రాజగోపాల్, ప్రతాప్,రాజు, రంగస్వామి, వికలాంగుల సంఘం నాయకులు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

- **మహిళా విద్యకు మహాత్మా జ్యోతిరావు పూలే మార్గదర్శకుడు**

**కర్నూలు, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కొరకు పాటుపడిన మహాత్మా జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నగరంలోని శరీన్ నగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అలాగే అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్దికంగా గానీ, సామాజికం గానీ ఒక చైతన్యవంతమైన జీవితం సాగించేందుకు చదువు చాలా అవసరమని మహాత్మా జ్యోతిరావు పూలే ఆనాడే చెప్పారన్నారు.. చెప్పడమే కాకుండా దానిని ఆచరించారన్నారు. కుల, లింగ, వివక్షతకు తావు లేకుండా విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిరావుపూలే ఆలోచనా విధానాన్ని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఆయన సహచరి సావిత్రిబాయికి గురువుగా మారి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. బాలికలకు, మహిళలకు చదువుకునేందుకు ప్రత్యేకంగా పాఠశాలలను నెలకొల్పారని, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆయన చేపట్టిన సంస్కరణలు చాలా గొప్పవని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి సి సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా వాండ్రాసి పెంచలయ్య

**తిరుపతి, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**



సమాజ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా వాండ్రాసి పెంచలయ్యను ఎన్నుకున్నట్లు సమాజ సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి చింతాబాబు తెలిపారు బుధవారం జరిగిన సమాజ సేవా సమితి రాష్ట్ర సమావేశంలో రాష్ట్ర కమిటీ వాండ్రాసి పెంచలయ్యను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకు న్నారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నికైన వాండ్రాసి పెంచలయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యార్థుల ప్రజల సమస్యల పరిష్కారాం కోసం పోరాడుతానని వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు, తనను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి, రాష్ట్ర కార్యదర్శి చింత బాబుకి,వాండ్రాసి పెంచలయ్య ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జరిగిన రంజాన్ వేడుకలు



**నంద్యాల/ పగిడ్యాల, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

రంజాన్ మాసం నెల పూర్తి కావడంతో పాటు నెలవంక కనిపించడంతో ప్రపంచ వ్యాప్తంగా నేడు రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు జరుపుకుంటున్నారు. దీనిని ఈద్ ఉల్ ఫితర్ అని కూడా పిలుస్తారు. నెలవంకను చూసిన తర్వతనే రంజాన్ పండను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. నెలంతా ఉపవాసం ఉండి ఈరోజు ఈద్ జరపుకోవడం సంప్రదాయంగా వస్తుంది.పడమర ప్రాత్తకోట గ్రామంలో తూర్పు ప్రాతకోట పడమర ప్రాతకోట గ్రామ ప్రజలు చిన్న పెద్ద తేడ లేకుండ ఈద్ ముబారక్ తెలుపుతూ ప్రార్థనలు చేసుకున్నారు.

## వైసిపి కార్యకర్త మృతి..

- **నివాళులర్పించిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్**



**కర్నూలు, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు మండలం దీన్నే దేవరపాడు అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్త ప్రతాప్ గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసు కున్న కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ దేవరపాడు గ్రామానికి చేరుకొని ప్రతాప్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు తదనంతరం కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బెలగల్ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, కొంతలపాడు శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ రామ్నాథ్ రెడ్డి, రేమట సంపత్ కుమార్, ఎదురు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ ప్రార్థనా వేడుకల్లో ఆలూరు వైసీపీ అభ్యర్థి బుసినే విరుపాక్షి



**హెూళగుంద, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

హెూళగుంద మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థి బుసినే విరుపాక్షి పాల్గొన్నారు. ముందుగా పవిత్ర రంజాన్ సందర్భంగా ఆలూరు నియోజకవర్గం ముస్లిం సోదరి సోదరీమణులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా లో మత గురువు మరియు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సామరస్యానికి సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు ప్రతీక రంజాన్ పండుగ అని బుసినే విరుపాక్షి అన్నారు. ఈ పవిత్ర రంజాన్ ప్రార్థనల్లో హెూళగుంద మండల వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు, ప్రజలు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు



**ఓర్వకల్లు, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

ఓర్వకల్లు మండలం లొద్దిపల్లె గ్రామ మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి తో పాటు 80 కుటుంబాలు గురువారం పాణ్యం నియోజకవర్గ సమన్వయకర్త గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. తదనంతరం గౌరు చరిత రెడ్డి వారికి కండువావేసి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారు భాస్కర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, వేణుగోపాలరావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పార్లమెంటు ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, మండల నాయకులు పాలకొలను సుధాకర్ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, కల్లూరు మండలం నాయకులు పూసలూరు ప్రభాకర్ రెడ్డి, లొద్దిపల్లె గ్రామ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, గిడ్డయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్త అంజి కుటుంబానికి అండగా ఉంటాం - కోట్ల





**బేతంచర్ల, ఏప్రిల్ 11(పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచర్ల మండల పరిధిలోని బలపాలపల్లి గ్రామానికి చెందిన టిడిపి డోన్ నియోజకవర్గ ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు పిక్కిలి అంజి ఈ నెల10వ తేదీన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.విషయం తెలుసుకున్న డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డిలు గురువారం బలపాలపల్లి గ్రామానికి వెళ్లి పిక్కిలి అంజి (ఆంజనేయులు) మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.తెలుగుదేశం కార్యకర్త అంజి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వారితో పాటు బుగ్గన ప్రసన్నలక్ష్మి పోలూరు రాఘవ రెడ్డి,పోలూరు వెంకటేశ్వర రెడ్డి,ఉన్నాం చంద్రశేఖర్, తిరుమలేష చౌదరి, షెక్షవాలి చౌదరి,బుగ్గన ప్రభాకర్ రెడ్డి తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## టిడిపి నుండి వైసీపీ లోకి చేరిక



**బేతంచర్ల, ఏప్రిల్ 11(పీపుల్స్ మోటివేషన్):-**

ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డి సమక్షంలో ప్యాపిలి తెలుగుదేశం పార్టీ పట్టణ టిడిపి యువజన అధ్యక్షులు , మండల బాలకృష్ణ ఫాన్స్ అధ్యక్షులు భూశెట్టి చిన్న సుంకయ్య ఆయన సోదరులు లక్ష్మణస్వామి, వెంకటేశ్వర్లు, పెద్ద సుంకయ్యలు టిడిపి పార్టీ నుంచి గురువారం వైసిపిలోకి చేరారు. ఆర్థిక మంత్రి బుగ్గన వైసీపీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి బుగ్గన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమమే వైసీపీ ద్యేయమని అన్నారు.రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని మంత్రి బుగ్గన సూచించారు. కార్యక్రమంలో ప్యాపిలి జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు బోరెడ్డి పుల్లారెడ్డి, రాము , మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, రాజా మురళి, భువనేశ్వర్ రెడ్డి, చిన్న రామంజి, బోర్రా బ్రదర్స్, కొండయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరులో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**కోడుమూరు, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

కోడుమూరు పట్టణంలో చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం సమన్వయకర్త ఆదిమూలపు సతీష్ పాల్గొన్నారు. సతీష్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాలను స్థాపించి ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అనే సామాజిక భావనను పెంపొందించిన గొప్ప దర్శానికుడు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, తాండ్రపాడు ఎంపీటీసీ హనుమంతు, కృష్ణాపురం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్, ప్రభుదాసు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ పర్వదిన వేడుకలు..

- ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు..



**నంద్యాల/రుద్రవరం, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రంలో పాటు మండలంలోని పలు గ్రామాలలో గురువారం ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇందులో భాగంగా ముస్లిం సోదర, సోదరీ మణులు కఠోర దీక్షతో 30 రోజులు ఉపవాసాలు ఉండి నమాజులు చేస్తూ మహమ్మద్ ప్రవక్త కృపకు పాత్రులవుతారని , కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకుంటూ సర్వమత సౌభ్రాతృత్వంతో ఉండే పండుగ ఈ రంజాన్ పండుగ అని నానుడి. ఈ సందర్భంగా ముస్లింల మత ప్రవక్త మాట్లాడుతూ హిందూ ముస్లింలు స్నేహపూర్వకంగా సమాజంలో కలసి మెలిసి జీవించాలని ఇతబోధ చేశారు.

## పాణ్యంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం



**పాణ్యం, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

పాణ్యం నియోజకవర్గం దుపాడు జాతీయ రహదారిలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు గురువారం మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి పాల్గొన్నారు. తదనంతరం గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనకు మరియు చట్టసభల్లో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, తెలుగు వివిధ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కాసేపోగు సూరి, రాచపూడి ఆనంద్, ఆశపోగు పరమేష్, మల్లెపువ్వు రమేష్, దేవదానం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడులో ఇన్సూరెన్స్ డ్రామా...



**పాములపాడు, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లా పాములపాడు మండలం కేంద్రం లో ఈ నెల 3 వ తేదీన జరిగిన గోదాము అగ్ని ప్రమాదంలో ఫారుక్ భాషా చనిపోయినట్లు చిత్రీకరించి ఆ స్థానం లో ప్రతాప్ అనే మానసిక వికలాంగుడునీ దహనం చేసిన ఘటన కలకలం రేపింది. ప్రతాప్ అనే మానసిక వికలాంగుడు కనిపించటం లేదని పోలీసు వారికీ వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయటంతో విచారణలో ఈ విషయం వెలుగు చూసింది మిగతా వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. కోటి రూపాయల ఇన్సూరెన్స్ చేసి... ఆ డబ్బుల కోసం ప్రతాప్ అనే మానసిక వికలాంగుడిని తగులబెట్టి ఫారూక్ భాషా చనిపోయినట్లు జనాలని నిర్మించినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బీజేపీ, టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిక

- వైసిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూమా కిషోర్ రెడ్డి.



**నంద్యాల/రుద్రవరం, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల పరిధిలోని పెద్ద కంబలూరు, గోనం పల్లె, పందిర్ల పల్లె గ్రామాలకు చెందిన 100 కుటుంబాలు బిజెపి, టిడిపి పార్టీలను వీడి వైసిపి పార్టీలోకి చేరినట్లు మంగలి మోహన్ తెలిపారు. గురువారం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ అటు కేంద్రంలోని బిజెపి పార్టీ ఇటు రాష్ట్రంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న టిడిపి పార్టీల మాయమాటలు నమ్మి మోసపోయిన కుటుంబాలు ఇవాళ వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై వైసిపి పార్టీలో చేరడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గంధం భాస్కర్ రెడ్డి, మంగలి మోహన్, ప్రభాకర్, వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శుక్రవారం । ఏప్రిల్ । 12 । 2024

జనరల్ న్యూస్ 05

# హెటిరోతో రేవంత్ సెటిల్‌మెంట్


- గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపణ

**హైదరాబాద్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

గత కేసీఆర్ ప్రభుత్వ అవినీతిని అడ్డు పెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి వేల కోట్లు సెటిల్మెంట్లు చేస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదని.. సీఎం రేవంత్ రెడ్డి 5 ఏళ్లలో సగం రోజులు మాత్రమే సీఎంగా ఉంటారని.. ప్రతిపక్షాలు తరచూగా విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై ఏలేటి మహేశ్వరరెడ్డి కూడా మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ అంటే.. వంతుల వారిగా అని.. తన వంతు ముఖ్యమంత్రిగా పదవీ కాలం ఎన్నిరోజులని ఢిల్లీ కాంగ్రెస్ హై కమాండ్‌ను అడగటానికి రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్తున్నారని మహేశ్వరరెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... సొంత మనుషులతో కలిసి రేవంత్ ధరణిపై కన్నేశారని విమర్శించారు. హెటిరో డగ్స్ అధినేత పార్థసారథిరెడ్డికి చెందిన 15ఎకరాల భూమి విషయంలో భారీ సెటిల్మెంట్ జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు. తంలో పార్థసారథిరెడ్డికి ఇచ్చిన భూమిపై కోర్టుకెళ్లిన రేవంత్.. ఇప్పుడు ఆయనతో ఎలా సెటిల్మెంట్లు చేసుకున్నారని ప్రశ్నించారు. జీవో నంబర్ 37తో పార్థసారథిరెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి సహకరించారని విమర్శించారు. ప్రభుత్వ రేటు ప్రకారం పార్థసారథిరెడ్డికి ఇచ్చిన భూమి విలువ రూ. 505కోట్లు ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై రేవంత్.. రీ సెటిల్మెంట్లు చేసుకుంటున్నారని ఆక్షేపించారు. గత కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై విచారణ చేయకుండా.. రేవంత్ సెటిల్మెంట్లు చేసుకుంటున్నారన్నారు. తెలంగాణలో జరుగుతోన్న .. ఆర్, బీ.. టాక్స్‌పై బీజేపీ దగ్గర ఆధారాలున్నాయని తేల్చిచెప్పారు. ఎమ్మెల్యే రాజగోపాలరెడ్డి ఇంటికి సీఎం రేవంత్ పోగానే.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభద్రతాభావంలో ఉన్నారన్నారు. అవినీతి ఆధారాలు బయటకు వస్తున్నాయని.. డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు సచివాలయంలో ఆరో అంతస్తును బంద్ చేయించారని మహేశ్వరరెడ్డి సెటైర్లు గుప్పించారు.

## ఎపిని దుర్మార్గ పాలన నుంచి రక్షించుకోవాలి

- రాక్షస పాలనకు చరమగీతం పాడాల్సిందే
- చెత్తమీదా పన్ను వేసిన ఘనుడు జగన్
- అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహిస్తాం
- అంబాజీపేట ప్రచారంలో చంద్రబాబు నిప్పులు



**అంబాజీపేట, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

దుర్మార్గమైన వైసీపీ ప్రభుత్వం నుంచి ఏపీని కాపాడటానికే తెలుగుదేశం – జనసేన – బీజేపీ మూడు పార్టీలు కలిసి ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఐదేళ్ల రాక్షస పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు పెంచారని మండిపడ్డారు. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని ఎద్దేవా చేశారు.గురువారం నాడు అంబాజీపేటలో చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ పై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. మంచి నీళ్లు అడిగితే కోనసీమ వాసులు కొబ్బరి నీళ్లు ఇచ్చే మంచి సంస్కరం ఇక్కడ ఉందని కానీ కోనసీమ జిల్లాలో ప్రజల మధ్య విద్వేషం రెచ్చగొట్టేలా జగన్ కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. గన్ ఒక్క డీఎస్సీ ఇవ్వలేదని , ఉద్యోగాలు ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అన్ని రంగాలను కోలుకోలేని దెబ్బ తీశారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులకు ఇవ్వాల్సిన నిధులను ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశారని విరుచుకుపడ్డారు. దళితులకు విదేశీ విద్య రద్దు చేశారన్నారు. 6 వేల మంది దళితులపై కేసులు పెట్టారని వాపోయారు. మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్.. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పగలరా?అని ప్రశ్నించారు. 186 మంది దళితులను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలకు ఎమ్మెల్సీ ఇచ్చి సామాజిక న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కాపులకు న్యాయం చేస్తామని మాటిచ్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరదల సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. కొబ్బరి పరిశ్రమలు ఏర్పాటుచేసి పూర్వ వైభవం తీసుకువస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలు లాంఛనమే.. కూటమే గెలుస్తుందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఇది చాలా కీలక సమయం.. ఐదేళ్ల నరకానికి, సంక్షోభానికి, సమస్యలకు చెక్ పెట్టే సమయం వచ్చిందన్నారు. చట్టబద్ధంగా కులగణన చేపడతాం. బీసీలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటా. సబ్ ఎ÷–లాన్ ద్వారా బీసీలను ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు తీసుకొస్తాం. ఆదరణ పథకం కింద రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తాం. చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం. వరికి గిట్టుబాటు ధర కల్పిస్తాం, కొబ్బరి ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేస్తాం. వైకాపా పాలనలో ఏ ఒక్క కుటుంబానికి న్యాయం జరగలేదు. సిద్ధం.. సిద్ధం అంటున్న వారికి యుద్ధం ఇద్దామని పవన్ చెప్పారు. మూడు జెండాలు వేరైనా లక్ష్యం ఒక్కటే. రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు ప్రజలు సహకరించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## మహాత్మాజ్యోతిరావుపూలే ఘనంగా జయంతి వేడుకలు


- మహాత్మాజ్యోతి రావు పూలే ప్రపంచ ప్రఖ్యాతి, విశ్వవిఖ్యాత మహా సంఘసంస్కర్త
- దళితులకు,స్త్రీల కోసం విద్యాలయాలను ప్రారంభించిన మొట్టమొదటి సంస్కర్త
- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పాకుల వెంకట రాములు ఆధ్వర్యంలో



**పెబ్బేరు ఏప్రిల్ 11(పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో, గురువారం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర మహాత్మాజ్యోతి రావు ఫులే ప్రపంచ ప్రఖ్యాతి, విశ్వవిఖ్యాత చెందిన మహనీయుడని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ మహాత్మాజ్యోతి రావు ఫులే జయంతిని పురస్కరించుకొని మహాత్మాజ్యోతి రావు ఫులే విగ్రహానికి పూలమాలలు వేసి నివాలార్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.అస్పృశ్యతా నిర్మూలనకు నిరంతరం శ్రమించిన మహాత్ముడని కొనియాడారు.స్త్రీ విద్యలో రాణిస్తే సమాజంలో స్థితిని మార్చడానికి అత్యంత శక్తివంతమైన సాధనగా భావించి పాఠశాలలను స్థాపించారన్నారు.ఆయన స్వయంగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి స్త్రీ విద్యను ప్రోత్సహించారని తెలిపారు.దళితులకు,స్త్రీల కోసం విద్యాలయాలను ప్రారంభించిన మొట్టమొదటి సంస్కర్తని గుర్తు చేశారు.నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని హంటర్ కమీషన్ ను కోరడంతో పాటు సామాజిక సమతను సాధించడం కోసం అస్పృశ్యతకు విరుద్ధంగా పోరాటం చేశారన్నారు.సమాజంలోని అవకతవకలను అంటరానితనాన్ని, అసమానతలను లోకం గుర్తించేలా కృషి చేశారని పేర్కొన్నారు.భర్త చనిపోయిన విధవరాలైన స్త్రీలకు శిరోముండనం చేసే పద్ధతిని తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు.హిందువుల ఆచారాలలో కర్మకాండలలో ఎన్నో మార్పులను తీసుకువచ్చి జీవన పర్యంతం సామాజిక న్యాయంకోసమే పోరాడిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు.యువత ఆయన మార్గదర్శకాలలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు యాదవ్, వెంకటరమణ, తోకల సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, మాజీ సర్పంచ్ లు సురేందర్ గౌడ్, నరేందర్, శివ సాయి, గంధం సునీల్, తిమన్నగారి రాములు, రణధీర్ రెడ్డి, డాబా సత్యనారాయణ రెడ్డి, భారత్ కుమార్, వినయ్, వడ్డే అంజి, రాజు గౌడ్, రాజు గౌడ్, సాయి తేజ గౌడ్, గంధం అంజి, రాము, శివ, శివ కుమార్ గౌడ్, పాతపల్లి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే



**కర్నూలు, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈరోజు కర్నూలు నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కె.బాబు రావు అధ్యక్షతన మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ మహాత్మా చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పరిగెల మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి రామ్ పుల్లయ్య యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు..

## ధాన్యం దళారీలపై ఉక్కుపాదం

- జనగామ మార్కెట్లో నలుగురు ట్రేడర్ల సస్పెన్షన్
- రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదని సిఎం హెచ్చరిక

**హైదరాబాద్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

జనగామ వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ఘటనపై సర్కార్ సీరియస్ అయ్యింది. రైతుల్ని దోచిన వ్యాపారులపై పోలీసులు కేసులు పెట్టారు. కందుకూరి వెంకట్ నారాయణ, సుజాత, ఉషారాణిలపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 10న జనగామ మార్కెట్లో దళారులు పంటను తక్కువ ధరకే కొంటున్నారంటూ రైతులు ఆందోళన చేశారు. నలుగురు ట్రేడర్లు, మార్కెట్ కార్యదర్శి సస్పెండ్ చేశారు అడిషనల్ కలెక్టర్. ఇటు ఇదే ఇష్యూపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించిన ట్రేడర్లపై కేసులు పెట్టాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో జనగామ పోలీసులు కేసులు నమోదు చేశారు. ధాన్యం కొనుగోళ్లల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. ఈ మేరకు సంబంధిత వ్యవసాయ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన ఘటనపై రేవంత్ అధికారులను మందలించారు. రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్‌కి అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కాగా మరోవైపు ధాన్యాన్ని కొనట్లేదని రైతులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. అసలే వేసవికాలం పొలంలో ధాన్యం ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ధాన్యాన్ని కొనాలని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. రైతుల విన్నపంతో ప్రభుత్వం త్వరగా ధాన్యాన్ని కొనాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా తమకు సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

## తెలంగాణలో కొన్నిచోట్ల ఈదురుగాలతో వర్షం

- హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

**హైదరాబాద్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

ద్రోణికి తోడు తాజాగా ఆగ్నేయ రాజస్థాన్ ప్రాంతంలో కేంద్రీకృతమైన ఆవర్తనం నుండి మధ్య మహారాష్ట్ర,దక్షిణ కొంకణ్ మీదుగా కోస్తా కర్ణాటక ఉత్తర ప్రాంతాల వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ. ఎత్తులో కొనసాగుతున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయి గాలులు దక్షిణ, ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో రెండ్రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 37 డిగ్రీలు, 25 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో నైరుతి దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 35.8 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.9 డిగ్రీలుగా నమోదైంది. 69 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర, యానం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములుతో కూడిన మెరుపులు, ఈదురుగాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. వేడి తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాంధ్రలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. రాయలసీమలోనూ వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది.

## ఫేక్ ప్రచారాలతో వైకాపా దాడులు

**అమరావతి, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

వైకాపాను దారుణ పరాజయ భయం వెంటాడుతోందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎక్స్(ట్విటర్) వేదికగా విమర్శించారు. ఆ పార్టీ మూక ఓ వైపు ఫేక్ ప్రచారాలు, మరోవైపు దాడులకు తెగబడుతోందని ఆరోపించారు. ఒంగోలులో తెదేపా అభిమానులపై దాడి దుర్మార్గపు చర్య అన్నారు. సమతానగర్ కాలనీవాసులపై మాజీ మంత్రి, వైకాపా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గ్యాంగ్ దాడిని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్రమాలను ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పే ధైర్యం లేకే పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు ప్రాధాన్యం

- పూలే జయంతి సందర్భంగా స్మరించకున్న కెసిఆర్
- తెలంగాణ భవన్‌లో నివాలి అర్పించిన కెటిఆర్

**హైదరాబాద్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, సమసమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. పదేండ్ల తమ పాలనలో సబ్బండ వర్గాల కోసం అమలుచేసిన కార్యక్రమాల వల్ల సామాజిక ప్రగతి కార్యాచరణకు దారితీసిందని గుర్తుచేసుకున్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో వెనుకబడిన సమాజంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ వర్గాల చైతన్యం రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేసిందన్నారు. ఈ మొత్తం క్రమంలో మహాత్మా పూలే స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు. తమ పదేండ్ల పాలన కాలంలో అమలైన పథకాల కార్యాచరణ బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం చేసిందని తెలిపారు. అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. అదే స్ఫూర్తి, కార్యాచరణ కొనసాగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో బహుజనులు సమానత్వం సాధించేలా కృషి చేయడమే పూలేకు ఘన నివాళి అన్నారు. కాలంతో సంబంధం లేకుండా చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పూలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కులవివక్ష, అసమానతలపై ఆనాడే పూలే పోరాడారని చెప్పారు. విద్యతోనే సమానత్వం వస్తుందని, సావిత్రిబాయితో కలిసి అందరికి విద్య అందించేందుకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణలో భవన్‌లో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధసూదన్ చారి, కర్నెప్రభాకర్, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి పూలేకు కేటీఆర్ నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్య అందించామన్నారు. గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై రూ.లక్ష 25 వేలు ఖర్చుచేశామని తెలిపారు. జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం కొనసాగిందని చెప్పారు. ప్రతి పాఠశాలను ఇంటర్మీడియట్ కాలేజీకి అప్‌గ్రేట్ చేశామని, బీసీ విద్యార్థుల కోసం 33 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ ఇచ్చామన్నారు. ఈ విషయంలో దళిత, గిరిజన, బహుజన, అగ్రవర్ణ పేదలనే వివక్ష చూడలేదని చెప్పారు. టాటాలు, బిర్లాలు మాత్రమే ముఖ్యంకాదని, తాతలనాటి కులవృత్తులు కూడా అంతే ముఖ్యమని ఆచరణాత్మకంగా వాటికి ఒక్క రూపును, గౌరవాన్ని అందించామన్నారు. దేశమంతా స్కిల్ డెవలప్మెంట్ గురించి మాట్లాడుతున్నప్పుడు.. శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న బహుజన వర్గాల నైపుణ్యం గురించి మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తుచేశారు. అగ్గిపె÷-టటెలో పట్టిన చీర నేసే నేతన్న నైపుణ్యాన్ని తిరిగి గుర్తించామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉన్న అద్భుతమైన నైపుణ్యాన్ని కాపాడి వాటికి భద్రత ఇచ్చి వారికోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. యాదవులు, ముదిరాజులు తమ వృత్తి నైపుణ్యం ద్వారా దేశంలోనే రాష్ట్రాన్ని తమ రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. అదేవిధంగా ఒకప్పుడు ఊపిరి తీసుకునే నేతన్నలను ఈరోజు ఊపిరి పీల్చుకునే విధంగా తయారు చేశామన్నారు. కేసీఆర్ పథకాలతో నేత కార్మికులు నిలబడ్డారని, గీత కార్మికులకు సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఎంబీసీల కోసం వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. దళితబంధు, బీసీ బంధు, రైతుబంధు లాంటి పథకాలు ఆయా వర్గాల దశ మార్చాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. అదేవిధంగా పార్లమెంట్ జనరల్ సీట్లలో సగం బీసీలకే ఇచ్చారని తెలిపారు. తద్వారా బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని చెప్పారు. కేవలం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసమే కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయ అవకాశాల కోసం కూడా పాటుపడుతున్న పార్టీ తమదని చెప్పారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, వారి నుంచి ఓట్లు దండుకునేందుకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ పూలే పేరుతో రూ.20 వేల కోట్లతో బీసీ సబ్ ఎ÷-లాన్ పెడతామన్నారని, అయితే ఓట్ ఆన్ అకౌంట్ బ్జడెట్‌లో ఒక్క రూపాయి కేటాయించలేదని చెప్పారు. రానున్న బ్జడెట్‌లో రూ.20 వేల కోట్లు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఓబీసీలకు ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పారని, ఆ మాటను నిలుపుకోవాన్నారు. బీసీలకు అంతర్జాతీయ స్థాయి గురుకులాలు పెడతామ న్నారని, మండలానికి ఒకటి చొప్పున వెంటనే ప్రారంభించాలన్నారు. రాబోయే మూడేండ్లలో ద్విశతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే సమున్నత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీలో జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తమ నాయకురాలు కవిత డిమాండ్ చేశారని గుర్తుచేశారు. బీసీల విషయంలో కేవలం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన హామీలని ఆచరణలో పెట్టాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.

## వర్ణవివక్షతపై పోరాడిన క్రాంతికారుడు పూలే

**సిద్దిపేట, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**


బడుగు, బలహీన వర్గాల బాగుకోసం మహాత్మా జ్యోతిబా పూలే చేపట్టిన కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సామాజిక దార్శనికుడిగా, సంఘ సంస్కర్తగా, వర్ణవివక్షతపై పోరాడిన క్రాంతికారుడు పూలే అని చెప్పారు. ఆయన ఆశయాల సాధన, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందన్నారు. పూలే 198వ జయంతి సందర్భంగా సిద్దిపేటలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి హరీశ్ రావు పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పూలే, బాబు జగ్జీవన్‌రాం కలలుగన్న పాలనను తాము నిజం చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సామాజిక సమానత్వ దిశగా కృషి చేశామని తెలిపారు. వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధికి పూలే గురుకుల విద్యా సంస్థలను ఏర్పాటుచేశామన్నారు. పూలే బీసీ విదేశీ విద్యానిధి పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 లక్షలు ఆర్థికసాయం అందించామని చెప్పారు. బహుజనుల కోసం ఆత్మగౌరవ భవనాలు, బీసీల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశామని గుర్తుచేశారు. వృత్తుల వారీగా ప్రోత్సాహకాలు అందించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశామని వెల్లడించారు. బడుగు, బలహీనవర్గాల సమగ్రాభివృద్ధికి కృషి చేశామన్నారు.

# స్థిరమైన పాలన బిజెపికే సాధ్యం

- జిపు యాత్ర ప్రారంభించిన కిష్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్11(ఆర్ఎన్ఎ) :**

దేశంలో స్థిరమైన పాలన కోసం భాజపాను గెలిపించాలని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో ఆయన జీప్ యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ఫ్యూలు, మతకలహాలు, అవినీతి కుంభకోణాలేనని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే.. దేశంలో మళ్లీ కుటుంబ పాలన వస్తుందన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో కిషన్ రెడ్డి జీప్ యాత్ర ప్రారంభించారు. దేశంలో స్థిరమైన పాలన కోసం బిజెపిని గెలిపించాలని కిషన్ రెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ వస్తే కర్ఫ్యూ,



మతకలహాలు, అవినీతి కుంభకోణాలు జరుగుతాయని ఆరోపించారు. కాంగ్రెస్ గ్యారంటీల అమలు ఏమైందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వస్తే.. మళ్లీ కుటుంబపాలన వస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# సిఎం జగన నాయకత్వమే శరణ్యం

- బడుగు బలహీన వర్గాలకు ఇదే వరం
- కార్యకర్తల సమావేశంలో మంత్రి బొత్స

**విజయనగరం, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

బడుగు, బలహీన వర్గాలకు సీఎం జగన్ నాయకత్వం అవసరమని, ఆయన గెలిస్తేనే న్యాయం జరుగుతుందని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇచ్చిన మాటను, హామీని నెలబెట్టుకొని ఓటు అడుగుతున్న ఏకైక వ్యక్తి సీఎం జగన్ అని మంత్రి బొత్స అన్నారు. విజయనగరంలో వైస్సార్సీపీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు కష్టపడితే మళ్లీ మన గౌరవం నిలిబెట్టుకుంటామని గుర్తుంచుకోవాలన్నారు. చిన్న చిన్న మనస్పర్థలు ఉన్న వాటిని పక్కన పెట్టి పనిచేయాలని పిలుపునిచ్చారు. మనపై వచ్చే వ్యతిరేక వార్తలు, ప్రచారాలును తిప్పికొట్టాలి. ఈ రోజున మీడియా కన్నా.. సోషల్ మీడియా పవర్ ఫుల్‌గా ఉంది. సోషల్ మీడియా ద్వారా మన ప్రచారం పెంచండి. రాష్ట్రంలో పేదరికం ఐదేళ్లలో గణనీయంగా తగ్గింది. వ్యవసాయం కూడా అభివృద్ధి బాటలో ఉంది. అన్ని వ్యవస్థల్లో సమూల మార్పులు చేసి ఇతర రాష్ట్రాలును వెనక్కి నెట్టి ముందు వరసలోకి వచ్చాం. చంద్రబాబు హయాంలో కూటమి దోపిడీ, దౌర్జన్యాల కూటమి. చంద్రబాబుకి చెప్పుకోవడానికి ఏమిలేక బురద జల్లుతున్నారు. ఆయనలాగా జగన్ పేజీలు పేజీలు మేనిఫెస్టో హామీలు ఇవ్వలేరు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన హయాంలో ఏ రోజుయిన ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. మాయ మాటలు చెప్పే చంద్రబాబును ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరు. మన పార్టీలో అసమ్మతితో ఉన్న నాయకులను పట్టించుకోకండి. వారు వెళ్లిపోయిన పార్టీకి వచ్చిన నష్టం ఏమి లేదు. జగన్ నాయకులను నమ్ముకోలేదు.. ప్రజలను నమ్ముకున్నాడు. ప్రజల్లో ఆయనకి ఉన్న అభిమానం ఎవరు చేరపలేనిది. వైఎస్ జగన్ మళ్లీ సీఎం అవుతారనేది 100 శాతం నిజం అని మంత్రి బొత్స పేర్కొన్నారు. పురందేశ్వరి ఐఏఎస్, ఐపీఎస్‌లు మీద లెటర్స్ రాస్తున్నారు. హెరిటేజ్ సంస్థ మేనేజర్లును పెట్టి ఎలక్షన్ చేయాలా?. మంచి, చెడు ఏది ఆలోచించకుండా బురద జల్లుతున్నారు. ఇవ్వేమి పట్టించుకోకుండా ఎలక్షన్లలోకి వెళ్లి కష్టపడండని నాయకులు, కార్యకర్తలకు మంత్రి బొత్స సూచించారు.సీఎం జగన్ ప్రభుత్వం అవసరం, ఆవశ్యకత ఈ రాష్ట్ర ప్రజలకు ఉందని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సీఎం జగన్ పెట్టిన వ్యవస్థలు దేశంలో ఎక్కడా లేవన్నారు. జగన్ అమల చేసిన సంస్కరణల వలన రాష్ట్రంలో పేదరికం తగ్గిందని తెలిపారు. విద్యలో కూడా కేరళను అధిగమించామని చెప్పుకొచ్చారు. సీఎం జగన్ చెప్పిందే చేశారని... చేయలేనివి చెప్పరని అన్నారు. ఆర్థిక కారణాల వలన సీపీఎస్ చేయలేకపోయామని... సీపీఎస్ కన్నా మెరుగైన పథకం పెట్టామని వెల్లడించారు. 14 ఏళ్ల చరిత్రలో చంద్రబాబు చెప్పింది చేశామని చెప్పగలరా అని ప్రశ్నించారు. జగన్ నాయకత్వం చేస్తున్నది నాయకులతో కాదని... ప్రజలతో అని మంత్రి అన్నారు. మానసికంగా ఆందోళనకు గురిచేసేందుకే తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కానీ అవి పట్టించుకునే పరిస్థితిలో లేమన్నారు. 30 మంది ఐఏఎస్ అధికారులపై కేంద్ర ఎన్నికల కమిషన్‌కు పురందేశ్వరి ఫిర్యాదు చేశారని.. వారిని సీఎం జగన్ నియమించారా అని ప్రశ్నించారు. గతంలో వారు చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి రోశయ్య ప్రభుత్వ హయాంలో పనిచేయలేదా అని అడిగారు. వారందరిపై చర్యలు తీసుకుంటే.... ఎన్నికలు నిర్వహించేది ఎవరు..? వారిని కాదని హెరిటేజ్ ఫుడ్స్ సిబ్బందితో ఎన్నికలు నిర్వహించాలా? అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ ఎద్దేవా చేశారు.

## ఆర్టికల్ 370ని మార్చే ధైర్యం చేయకండి

**మాండ్లా, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. గురువారం మధ్యప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, ఓ ప్రచార సభలో మాట్లాడుతూ.. "ఆర్టికల్ 370ని మార్చడానికి ధైర్యం చేయవద్దు" అని కాంగ్రెస్‌ని హెచ్చరించారు. జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం బీజేపీ కార్యకర్తలు, ప్రధాని మోడీ నిర్ణయమని చెప్పారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాలేదని, ఒక వేళ యాదృచ్ఛికంగా అదే జరిగితే ఆర్టికల్ 370ని మార్చడానికి ధైర్యం చేయవద్దని, కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని, మీ బుజ్జగింపు రాజకీయాలు ముగిశాయని అమిత్ షా అన్నారు.మధ్యప్రదేశ్ మాండ్లాలో జరిగిన బహిరంగ ర్యాలీలో మాట్లాడిన షా.. దేశంలో గిరిజనుల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. గత 10 ఏళ్లలో ముఖ్యంగా గిరిజనుల కోసం ప్రధాని మోడీ తీసుకువచ్చిన కేంద్ర పథకాలను హైలెట్ చేశారు. గిరిజనుల ఆధార్య దైవం బిర్సాముండా పుట్టిన రోజున 'జన్‌జాతీయ గౌరవ్ దివాస్'గా జరుపుకోవాలనేది ప్రధాని మోడీ ఆలోచన అన్నారు. మొదటి జనజాతీయ గౌరవ్ దివాస్‌ని మధ్యప్రదేశ్ (నవంబర్ 15, 2021న) జరుపుకున్నారని, గిరిజనుల కోసం పెసా చట్టాన్ని బీజేపీ అమలు చేసిందని అమిత్ షా చెప్పారు.

# ఎమ్మెల్సీ కవితకు మరో షాక్

- జైలులోనరే అరెస్ట్ చేసిన సిబిఐ

**న్యూఢిల్లీ, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐఅరెస్ట్ చేసింది. లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 6న కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ తో కలిసి ఆమె కుట్రలు పన్నారని సీబీఐ ఆరోపించింది. ఈ క్రమంలో కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ కు తరలించనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుండగా.. తాజాగా సీబీఐ కస్టడీలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితన మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమెను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు మార్చి 26 వరకూ ఈడీ కస్టడీకి అప్పగించింది. అనంతరం కస్టడీ గడువు ముగియడంతో కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించారు. రెండు రోజుల క్రితం మళ్లీ కోర్టులో హాజరు పరచగా.. ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించింది. దీంతో ఆమె ఈ నెల 23 వరకూ తీహార్ జైలులోనే ఉండనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 8న కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. అనంతరం ఈ నెల 8న దీనిపై తీర్పు వెలువరించింది. ఇక, ఈ కేసుకు సంబంధించి సీబీఐ అధికారులు కవితను గతంలోనే హైదరాబాద్ లో విచారించారు. ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న అనంతరం ఆమెను కోర్టు అనుమతితో ఈ నెల 6న ప్రశ్నించారు. తాజాగా, ఆమెను తీహార్ జైలు నుంతి తమ కస్టడీలోకి తీసుకున్నారు.

# వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న రేవంత్

**ఎమ్మెల్యే కెపి వివేకానంద ఆరోపణలు**

**హైదరాబాద్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

సిఎం రేవంత్ రెడ్డి అన్ని వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని... ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ విరుచుకుపడ్డారు. మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారన్నారు. స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శి తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. పార్టీ మారిన కడియం, తెల్లం వెంకట్ రావుపై అనర్హత పిటిషన్ ఇవ్వడానికి కలిసే అవకాశం ఇవ్వడం లేదని వెల్లడించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... పోస్టల్ ద్వారా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు పిటిషన్ పంపుతున్నామని చెప్పారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు మూడు మాసాల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్నారు. అనర్హత వేటు వేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో దీక్షలు చేస్తామని.. వారి ఇళ్ల ముందు నిరసన తెలుపుతామని అన్నారు. పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారని గుర్తుచేశారు. కానీ రేవంత్ రెడ్డి మాట తప్పారని.. మరి ఇప్పుడు ఎవరిని రాళ్లతో కొట్టాలని ప్రశ్నించారు. మారిన ఎమ్మెల్యేలను కొట్టాలా? లేకపోతే... చేర్చుకుంటున్న రేవంత్‌ను రాళ్లతో కొట్టాలా? అని నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను పక్కన పెట్టుకుని కాంగ్రెస్ ఫిరాయింపుల తీర్మానం పెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే కన్ఫ్యూజన్ పార్టీ అంటూ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ విమర్శలు గుప్పించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । ఏప్రిల్ । 12 । 2024
జనరల్ న్యూస్ 07

# అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన గుజరాత్

- ఉత్కంఠభరిత పోరులో చివరి బంతితో గెలుపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

అసాధ్యమనుకున్న విజయాన్ని గుజరాత్ తన ఖాతాలో వేసుకుంది. చివరి బంతి వరకూ ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో రాజస్థాన్‌పై గెలిచింది. దీంతో ఐపీఎల్ 17వ సీజన్‌లో రాజస్థాన్ తొలి ఓటమిని రుచిచూసింది. ఒకదశలో ఆ జట్టు విజయం ఖాయమని అంతా భావించారు. కానీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (72)తోపాటు సాయి సుదర్శన్ (35), రషీద్ ఖాన్ (24?), రాహుల్ తెవాతియా (22) రాణించడంతో గుజరాత్ విజయం సాధించింది. అయితే ఇందులో రషీద్ ఖాన్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. వ్యక్తిగత ప్రదర్శనతో జట్టు విజయం సాధిస్తే ఆ అనుభూతి చాలా బాగుంటుంది. ఎలా ఆడాలని భావించానో అదేవిధంగా బ్యాటింగ్ చేశా. గత మూడు- నాలుగు నెలల ముందు వరకు నేను పెద్దగా బౌలింగ్ చేయలేదు. బంతిపై కాస్త గ్రిప్‌ను కూడా కోల్పోయినట్లు భావించా. అయితే, గుజరాత్ ట్రైనింగ్ సెషన్స్‌లో పాల్గొనడంతో మళ్లీ లయను అందుకోగలిగా. బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌ను ఆస్వాదించా అని రషీద్ ఖాన్ తెలిపాడు. అతడు బౌలింగ్‌లో 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశాడు. బ్యాటింగ్‌లోనూ జట్టును గెలిపించడంతో అతడికే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ప్రముఖ కామెంటేటర్ హర్షా భోగ్లే వ్యాఖ్యలకు గిల్ ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. మీరంతా చాలా బాగా ఆడారు. మీ ఖాతాలో రెండు పాయింట్లు చేరాయి. అయితే, ఇంకాస్త ముందుగానే గెలవాల్సిన మ్యాచ్‌ను చివరి వరకూ తీసుకెళ్లారని కొందరు అనుకుంటున్నారు. అయితే, నేడు విజయం సాధించడంపై అభినందనలు అని హర్షా భోగ్లే అన్నారు. కెప్టెన్ గిల్ మాట్లాడుతూ.. మేం బరిలో ఉన్నప్పుడు ఎంతటి లక్ష్యమైనా సురక్షితం కాదని గుర్తుంచుకోవాలి. చివరి మూడు ఓవర్లలో 45 పరుగులు చేయాల్సిన తరుణమది. పెద్ద కష్టమేం కాదు. అలాంటి మైండ్‌సెట్‌తో ఆడాం. గణాంకాల ప్రకారం క్రీజ్‌లోని ఇద్దరు బ్యాటర్లు ఒక్కొక్కరు 9 బంతుల్లో 22 పరుగులు చేస్తే సరిపోతుంది. అందులో ఒకరు ఇంకాస్త దూకుడుగా ఆడితే మరింత సులువుతుంది. ఓవర్‌లో రెండు లేదా మూడు బంతులను ఎటాక్ చేస్తే చాలు. రషీద్ ఖాన్, రాహుల్ తెవాతియా అదే చేశారు. చివరి బంతికి రషీద్ ఖాన్ ఫోర్ కొట్టడం అద్భుతం. గత మ్యాచ్‌లోనూ 50 శాతం వరకు మేం ఆధిపత్యం ప్రదర్శించాం. చివర్లో ఇబ్బంది పడి దానిని కోల్పోయాం. ఈసారి మాత్రం రషీద్ ఖాన్ మ్యాచ్‌ను గెలిపించాడు. అతడు అద్భుతమైన ప్లేయర్. ఇలాంటి క్రికెటర్ ఉండాలని ప్రతి జట్టూ కోరుకుంటుంది" అని గిల్ వ్యాఖ్యానించాడు. మేం బౌలింగ్‌లో కొన్ని పరుగులను అదనంగా ఇచ్చాం. కానీ, బ్యాటింగ్‌లో మాత్రం మా వాళ్లు అద్భుతంగా రాణించారు. చివరికి విజయం సాధించగలిగాం. పవర్ ప్లేలో ఎక్కువ పరుగులు చేయాలని ముందే అనుకున్నాం. ఆ తర్వాత స్వల్ప వ్యవధిలో వికెట్లను కోల్పోవడంతో ఆందోళనకు గురయ్యాం. బ్యాటింగ్ చేయడం ఇక్కడ అంత సులువేం కాదు. చివర్లో మా హిట్టర్లు దూకుడుగా ఆడి పరుగులు రాబట్టారు. ఇలాంటి సమయంలో మాకు ఈ విజయం అత్యంత కీలకం. మున్ముందూ ఇదే ఊపును కొనసాగించేందుకు ప్రయత్నిస్తాం అని సాయి సుదర్శన్ తెలిపాడు.

## ఐపిఎల్‌ను క్యాష్ చేసుకుంటున్న ముఠా

- బ్లాక్‌లో టిక్కెట్లు అమ్ముతున్న వారి అరెస్ట్

**చెన్నై, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

దేశమంతా ఐపీఎల్..ఫీవర్. సాయంత్రం అయితే టీవీల ముందు.. తెల్లారిందంటే, ముందు రోజు జరిగిన మ్యాచ్ గెలుపోటములపై చర్చ. దీన్ని అవకాశంగా చేసుకొని కొందరు కేటుగాళ్లు బ్లాక్ మార్కెట్ దందాకు తెరలేపారు. తక్కువ ధరకు ఆన్‌లైన్‌లో టికెట్లు కొని.. వాటిని ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. అలాంటి ముఠాను చెన్నై పోలీసులు పట్టుకున్నారు. ఏప్రిల్ 8న చెన్నైలోని చెపాక్ క్రికెట్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ - కోల్‌కత్తా నైట్ రైడర్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ టికెట్ల విక్రయాలు ఆన్‌లైన్‌లో ప్రారంభమైన 10 నిమిషాల్లోనే అయిపోయాయి. దీంతో మ్యాచ్ చూడాలనుకున్న చాలా మంది నిరుత్సాహ పడ్డారు. అలా టికెట్లు లభించని అభిమానులు.. దీని వెనుక కొందరి హస్తం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందించారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు స్టేడియం పరిసరాల్లో అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ సమాచారం మేరకు నగర పోలీస్ కమిషనర్ సందీప్ రాయ్ రాథోడ్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ టికెట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్న వారిని పట్టుకునేందుకు ఇన్‌స్పెక్టర్ల నేతృత్వంలోని పోలీసు బృందాలను నియమించారు. పట్టాభిరం గేట్, వల్లజా రోడ్, బెల్స్ రోడ్, వల్లజా రోడ్ జంక్షన్, విక్టోరియా హాస్టల్ రోడ్ జంక్షన్, చెపాక్ రైల్వే స్టేషన్ వంటి ప్రాంతాల్లో నిఘా ఉంచిన పోలీసులు.. అధిక ధరలకు మ్యాచ్ టికెట్లు విక్రయిస్తున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.13,500 విలువైన 13 టిక్కెట్లు, రూ.2,950 నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్టేషన్ బెయిల్‌పై వారిని విడిచిపెట్టారు.

## ట్యాపింగ్‌పై అవసరమైనప్పుడు స్పందిస్తాం: సిపి

**హైదారాబాద్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎంతటి దుమారాన్ని రేపుతుందో అందరికీ తెలిసిందే. రాజకీయ నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేశారనే వార్త రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసులో ఆనాటి పోలీసు ఉన్నతధికారులు అరెస్ట్ అవగా.. వారి రిమాండ్ రిపోర్ట్‌లో అనేక కీలక విషయలు వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఈ వ్యవహారంపై హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డిమొదటిసారి స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పారదర్శకంగా విచారణ కొనసాగుతోందన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు వెల్లడిస్తామన్నారు. పొలిటికల్ లీడర్ల నోటీసులపై త్వరలో వెల్లడిస్తామని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## షబ్బీర్ నివాసానికి సిఎం రేవంత్

- రంజాన్ విందు ఇచ్చిన అలీ

**హైదారాబాద్, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

సీఎం రేవంత్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం రంజాన్ సందర్భంగా హైదరాబాద్‌లో కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విందు ఆరగించారు. కాగా, రంజాన్ పర్వదినం లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ కు ఘన స్వాగతం పలికారు. అక్కడ షబ్బీర్ అలీ, ఇతర ముస్లిం పెద్దలకు సీఎం పండుగ శుభాకాంక్షలు చెప్పారు సీఎం. వేడుకల్లో భాగంగా అందరితో కలిసి విందు ఆరగించారు సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం సిఎంరేవంత్ రెడ్డి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. సాయంత్రం హస్తినలో కాంగ్రెస్ ముఖ్య నేతలతో భేటీకానున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 3 ఎంపీ సీట్లలో అభ్యర్థుల ఖరారుపై ఢిల్లీ పెద్దలతో చర్చ చేయనున్నారు. మొత్తం 17 స్థానాలకు ఇప్పటివరకు 14 సీట్లలో అభ్యర్థులను ప్రకటించింది హైకమాండ్. ఇక ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ సీట్లలో అభ్యర్థుల ఎంపికపై పార్టీ లీడర్లతో రేవంత్ చర్చిస్తారని తెలుస్తోంది.

## ఉగాది వేడుకల్లో అపశృతి

- 15మంది చిన్నారులకు గాయాలు
- చిన్నారులను పరామర్శించిన ఎంపి అభ్యర్థి శబరి

**కర్నూలు, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

ఉగాది వేడుకలు ఆ గ్రామంలో తీవ్ర విషాదం నింపింది. కల్లూరు మండలంలో ఉగాది ప్రభలు ఊరేగిస్తున్న టైంలో జరిగిన ప్రమాదం 15 మంది చిన్నారుల ప్రాణాల మీదికి తీసుకొచ్చింది. ప్రభలు ఊరేగిస్తున్న టైంలో విద్యుత్ తీగలు తగలడంతో ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో 15 మది చిన్నారుల గాయపడ్డారు. వారిని హుటాహుటిన కర్నూలు జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్నూలు జిల్లా సమీపంలోని చిన్నటేకూరులో విద్యుత్ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారుగా 15 మంది చిన్నారులకు విద్యుత్ షాక్ తగిలింది. ఉగాది ఉత్సవాల సందర్భంగా గ్రామంలో రథోత్సవం జరుగుతోంది. రథం లాగుతున్న సమయంలో విద్యుత్ తీగలు తగలడంతో ప్రమాదం జరిగింది. రథంపై ఉన్న చిన్నారులకు కరెంట్ షాక్ కొట్టడంతో వారంతా కిందపడిపోయారు. ప్రమాదంలో గాయపడిన చిన్నారులను స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. రథోత్సవం సందర్భంగా కరెంటు తీయకుండా రథం లాగడమే ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ముందు జాగ్రత్తగా అన్ని ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ ప్రమాదం జరగడం ఒకసారిగా ప్రజలు ఆందోళనకు గురయ్యారు. అస్వస్థకు గురైన చిన్నారులను స్థానిక ప్రభుత్వాసు తరలించారు ప్రమాదంలో అస్వస్థకు గురైన చిన్నారులను నంద్యాల టిడిపి పార్లమెంట్ అభ్యర్థి శబరి పరామర్శించారు.

## లక్షద్వీప్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తొలిశాఖ

- పర్యాటకులు పెరగడంతో బ్యాంకింగ్ సేవలకు ఛాన్స్

**కవరత్తీ, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లక్షద్వీప్‌లోని కవరత్తీ ద్వీపంలో తొలి శాఖను ప్రారంభించింది. ఈ కేంద్రపాలిత ప్రాంతంలో బ్రాంచిని ఏర్పాటు చేసిన తొలి ప్రైవేటు బ్యాంకుగా నిలిచింది. మాల్దీవులతో వివాదం నేపథ్యంలో లక్షద్వీప్ పర్యాటక స్థలంగా ప్రాముఖ్యతను సంతరించు కుంటున్న విషయం తెలిసిందే. ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు అక్కడ పర్యటకాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇటీవల టూరిస్ట్‌ల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ తరుణంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తమ శాఖను ప్రారంభించడం గమనార్హం. పర్సనల్, డిజిటల్ బ్యాకింగ్ సహా కస్టమర్లకు వివిధ రకాల సేవలను అందిస్తూ ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో సేవలను మెరుగుపరుస్తామని హెచ్‌డీఎఫ్‌సీ తెలిపింది. రిటైలర్లకు క్యూఆర్ కోడ్ ఆధారిత లావాదేవీలను సైతం అందిస్తామని వెల్లడించింది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రముఖ పర్యటక ప్రదేశాలన్నింటిలో హెచ్‌డీఎఫ్‌సీ శాఖలున్నాయి. 2023 డిసెంబర్ 31 నాటికి ఈ బ్యాంకుకు దేశవ్యాప్తంగా 8,091 బ్రాంచీలున్నాయి. వీటిలో 52 శాతం సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. 3,872 నగరాల్లో 20,688 ఏటీఎంలను నిర్వహిస్తోంది.

## కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు

- మా నాయకుడు రేవంత్ రెడ్డియే
- మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్య

**నల్గొండ, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ది పొందాలని చూస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలే నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి 10 ఏళ్ల పాటు సీఎంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నారు. కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరన్నారు. అలాగే తమ పార్టీలో గ్రూపులు లేవని కోమటిరెడ్డి అన్నారు.నల్గొండలో ఈద్గా వద్ద సీనియర్ నేత జానారెడ్డితో కలిసి ముస్లింలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సీఎం పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని తెలిపారు. ఏకనాథ్ షిండేను సృష్టించిందే బీజేపీ అని కోమటిరెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందన్నారు. పనికి రాని మాటలు, చిట్‌చాట్‌లు బంద్ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలుచుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలుచుకుంటే తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. మా పార్టీ అంతర్గత విషయాల్లో మహేశ్వర్ రెడ్డి జోక్యం చేసుకోవద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి హితవు పలికారు.

## బిఆర్ఎస్ ప్రచార రథాలకు శ్రీకారం

**సంగారెడ్డి, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

మెదక్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకార్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ప్రచార రథాలను ఎమ్మెల్యే ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంగారెడ్డి నియోజకవర్గం నుంచి వెంకట్రామిరెడ్డికి భారీ మెజార్టీ ఇస్తామని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుంద న్నారు. పాలన అనుభవం ఉన్న వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాణిక్యం, మామిళ్ల రాజేందర్, బుచ్చిరెడ్డి, నరహరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి దర్శనం కోసం నకిలీ ఐఎఎస్ అవతారం

**తిరుమల, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

తిరుమలలో వేంకటేశ్వరస్వామిని దర్జాగా దర్శించుకునేందుకు ఓ నకిలీ ఐఏఎస్ చేసిన ప్రయత్నాలను టీటీడీ అడ్డుకుంది. నరసింహారావు అనే వ్యక్తి నకిలీ ఐఏఎస్‌గా అవతారమెత్తి గురువారం స్వామివారి దర్శనానికి తిరుమలకు చేరుకున్నాడు. తాను ఐఏఎస్ అధికారినంటూ టీటీడీ ఈవో కార్యాలయంలో సిఫార్సు లేఖను అందించాడు. తాను జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్నానని బుకాయించాడు. లేఖను క్షుణ్ణంగా పరిశీలించిన ఈవో కార్యాలయ అధికారులు అనుమానించి అతడిపై ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతో అతడి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో విజిలెన్స్ అధికారులకు అప్పగించారు. వారి విచారణలో నకిలీ ఐఏఎస్‌గా తేలడంతో అదుపులోకి తీసుకుని పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు అతడిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వలంటీర్లపై పూటకో మాట

**చంద్రబాబు తీరుపై మండిపడ్డ సజ్జల**

**అమరావతి, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

వాలంటీర్ల వ్యవస్థపై పూటకో మాట మాట్లాడుతున్నారని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుపై ఏపీ ప్రభుత్వ సలహాదారుడు, వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి నేతల తీరుపై ధ్వజమెత్తారు. వాలంటర్లను తొలగిస్తామని ఒకసారి, వారికి రూ. 10 వేలు గౌరవ వేతనం చెల్లిస్తామని ఇంకోసారి ఇలా పూటకో మాట మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఓట్ల కోసం అబద్దపు హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు. పింఛన్ల ఆపేందుకు అనేక కుట్రలు పన్నారని విమర్శించారు. చంద్రబాబు పవన్‌కల్యాణ్ వాలంటీర్ల వ్యవస్థపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజలు మరిచిపోలేదని వ్యాఖ్యనించారు. 1995 నుంచి ఇప్పటి వరకు చంద్రబాబు మారలేదని పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను తొలగించి జన్మభూమి కమిటీ సభ్యులకు బాధ్యత అప్పగించడం ఖాయమని అన్నారు. ప్రభుత్వ పథకాలతో లబ్దిపొందుతున్న ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకుంటారని వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో? తిరిగి వైసీపీ అధికారంలోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. ఓటమి భయంతో టీడీపీ నాయకులు వైసీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతూ కేసులు నమోదు చేయడం సిగ్గుచేటని ఆరోపించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత వైసీపీ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగితే జగన్ అమోఘ విజయం సాధించబోతున్నారని పేర్కొన్నారు.

## అల్లా దీవెనలతో శుభాలు కలగాలి: జగన్

**అమరావతి, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

కఠిన ఉపావస దీక్షల విరమణ రోజు జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం వైఎస్ జగన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలుగాలని ఆకాంక్షించారు. మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ మత సామరస్యానికి, సుహృద్భావానికి , సర్వమానవ సమత్వానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలువాలని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తెలుగు రాష్టాల్లోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలకు అతిపెద్ద పండుగ రంజాన్‌లో ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలపై అల్లా కరుణ ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనంద, ఐశ్వర్యాలు భగవంతుడు ప్రసాదించాలని వేడుకున్నారు.

## పూలే ఆశయ సాధన కోసం నిరంతరం కృషి

**పెద్దపల్లి, ఏప్రిల్11(పీపుల్స్ మోటివేషన్) :**

మహాత్మ జ్యోతిరావు పూలేవర్ధంతి వేడుకలను పెద్దపల్లి జిల్లా మంథనిలో ఘనంగా నిర్వహించారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పాల్గొన్నారు. పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద భీమ్ దీక్ష)తీసుకున్నారు. ఈ సందర్భంగామధుకర్ మాట్లాడుతూ..పూలే ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. మహనీయుల ఆశయ సాధనలో భాగంగా భీమ్ దీక్షను తీసుకున్నట్లు తెలిపారు. దేశానికి పూలే, అంబేద్కర్ చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల, మతాలకు అతీతంగా సబ్బండ వర్ణాలకు సంక్షేమానికి పాటుబడిన గొప్ప వ్యక్తులు అని కొనియాడారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation


## నాని సరసన భాగ్యశ్రీ భోర్సే

ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ టాలీవుడ్ హీరో ఎవరంటే ఫస్ట్ గుర్తొచ్చే పేరు నేచురల్ స్టార్ నాని. గతేడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాని.. ఇటీవలే హాయ్ నాన్న లాంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో మరో హిట్ అందుకున్నాడు. ఇక ఈ సినిమా అనంతరం నాని వివేక్ ఆత్రేయతో సరిపోదా శనివారం అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్‌లో ఉండగానే నాని మరో స్టార్ దర్శకుడితో సినిమా ప్లాన్ చేసినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఓజీ దర్శకుడు సుజీత్‌తో తన తదుపరి సినిమాను చేయనున్నాడు నాని. ఈ మూవీని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియో విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో నాని సరసన టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ భోర్సే నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై భాగ్యశ్రీ భోర్సేతో సంప్రదింపులు జరపగా.. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. భాగ్యశ్రీ భోర్సే ప్రస్తుతం రవితేజ హీరోగా వస్తున్న మిస్టర్ బచ్చన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు విజయ దేవరకొండ ? జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో వస్తున్న మూవీలో కూడా భాగ్యశ్రీ భోర్సే ఎంపికయినట్లు సమాచారం. కాగా ఈ రెండు ప్రాజెక్ట్‌లపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## 'ఫ్యామిలీస్టార్'పై నెగెటివ్ ప్రచారం

**ఫిర్యాదు వార్తలను తోసిపుచ్చిన దేవరకొండ**

'ఫ్యామిలీస్టార్'పై నెగెటివ్ రివ్యూలు ఇస్తున్న వారిపై తాను పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వచ్చిన వార్తలకు నటుడు విజయ్ దేవరకొండ స్పందించారు. ఆయా కథనాల్లో ఎలాంటి నిజం లేదన్నారు. నెట్టింట వైరల్‌గా మారిన ఫొటో ఇప్పటిది కాదన్నారు. విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఫ్యామిలీ స్టార్' ఎన్నో అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలు అందుకుంది. ఇదిలా ఉండగా, సినిమా విడుదలకు విజయ్ దేవరకొండపై విమర్శలు కురిపిస్తూ సోషల్‌మీడియాలో పలువురు నెటిజన్లు ట్రోలింగ్ చేశారు. దీనిపై విజయ్ టీమ్ మాదాపూర్ పీఎస్ సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేసింది. ఉద్దేశపూర్వకంగా సామాజిక మాధ్యమాల్లో ప్రతికూల కామెంట్స్ చేస్తున్నారని తెలిపింది. ఆ పోస్టుల ఆధారంగా నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ క్రమంలోనే విజయ్ సైతం పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారంటూ ఓ ఫొటో బుధవారం చక్కర్లు కొట్టింది. దీనిపై ఆయన్ని సంప్రదించగా.. ఆ ప్రచారంలో నిజం లేదని స్పష్టతనిచ్చారు. అది ఇప్పటి ఫొటో కాదని.. కొవిడ్ సమయంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు దిగినప్పటిదన్నారు.





### మురుగుదాస్ మూవీ పేరు సికిందర్

కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కాంబోలో ఓ మూవీ రానున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. రంజాన్ కానుకగా సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబోలో ఈ సినిమా రానుండగా.. ఈ చిత్రానికి 'సికందర్'అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇక ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాను 2025 ఈద్ కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. బాలీవుడ్ టాప్ స్టార్ సల్మాన్ ఖాన్, సౌత్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కుతోంది. రంజాన్ సందర్భంగా ఈ సినిమా టైటిల్ ఎనౌన్స్ చేశారు మూవీ మేకర్స్. ఈ సినిమాకు సికందర్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. సాజిద్ నదివాలా నిర్మిస్తున్న ఈ సినిమాను వచ్చే ఏడాది రంజాన్ పండుగకు విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఇంకా ఎవరెవరు నటిస్తున్నారు, టెక్నికల్ టీమ్ వివరాలు ఇంకా వెల్లడించలేదు.

## పుష్ప-2 కోసం నిర్విరామ కృషి

**సమయానికి విడుదల చేసేలా టార్గెట్**

ఆగస్ట్ 15న 'పుష్ప-2' చిత్రం విడుదల పక్కా అని తేదీ ప్రకటించినప్పటికీ ఇంకా విడుదల అనుమానమే అంటూ నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఎన్ని గాసిప్‌లు వచ్చినా సుకుమార్ మాత్రం ఆయన పనిలో ఆయన బిజీగా గడుపుతున్నారు. కారణం ఆగస్ట్ 15న సినిమాను ఎట్టి పరిస్థితుల్లో విడుదల చేయాలి. అదే ఆయన ముందున్న టార్గెట్. దాని కోసం రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారు. 'పుష్ప 2' ఆగస్టు 15న రాదని, ఆలస్యం అవుతుందని రకరకాల రూమర్లు వస్తున్నా అవేం పట్టించుకోకుండా ముందుకు పోతున్నారు లెక్కల మాస్టారు. పోస్టర్‌లోనూ, టీజర్‌లోనూ ఆగస్టు 15నే వస్తున్నాం అని కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. ఇచ్చిన మాటకు, అనుకున్న టైమ్‌కి తెరపై బొమ్మ పడాలని నిద్ర లేని రాత్రులు గడుపుతున్నాడు. 'పుష్ప-2' టీమ్ ఎంత కష్టపడుతోందంటే, ఒకటి కాదు, రెండు కాదు, మూడు టీమ్ లుఈ సినిమా కోసం పని చేస్తున్నాయి. పుష్ప ఫైట్, సాంగ్, ప్యాచ్ వర్క్ ఒకేసారి చిత్రీకరణ జరుగుతున్నాయి. మూడు చోట్ల, మూడు టీమ్‌లతో ఒకే రోజు షూటింగ్ జరిగిన సందర్భాలు ఉన్నాయి. గత నెల రష్మిక యాగంటిలో చిత్రీకరణ చేస్తే, అదే రోజున రామోజీ ఫిల్మ్‌సిటీలో యాక్షన సీక్వెన్స్ జరిగాయి. ఎడిటింగ్ వర్క్ కూడా మూడు భాగాలుగా మూడు చోట్ల జరుగుతుందని తెలిసింది. మూడు చోట్లా.. సుకుమార్ అన్ని వ్యవహారాల్నీ కంట్రోల్ చేస్తున్నాడు. పగలు లేదు, రాత్రి లేదు. వర్క్ జరుగుతూనే ఉంది. సుకుమార్ కేవలం మూడు గంటలపాటే నిద్రపోతున్నారని చిత్ర బృందం చెబుతోంది. జూన్ చివరి వారంలో షూటింగ్ పూర్తి చేస్తే జులై మొత్తం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చేసుకోవొచ్చు. ఆగస్టులో ప్రమోషన్లకు తిరిగే ఛాన్స్ ఉంది. 'పుష్ప' చిత్రానికి కూడా ఇలాగే జరిగింది. చివరి నిమిషం వరకూ పనులు జరుగుతున్నాయి. అందుకే ప్రమోషన్లకు పెద్దగా సమయం దొరకలేదు. అయితే ఈసారి అలా జరగకుండా జాగ్రత్త తీసుకునే ప్రయత్నంలో ఉన్నారు సుక్కూ. అల్లు అర్జున్, రష్మిక జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫవాద్ ఫాజిల్, సునీల్, రావు రమేశ, అనసుయా, సునీల్ కీలక పాత్రధారులు. మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.





Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com